క్లుప్తంగా

భూసర్వే డీటీగా రాజకుమార్

గంపలగూడెం: భూసర్వే ప్రత్యేక డిప్యూటీ తహసీల్దార్‌గా రాజకుమార్ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్షలో భూ రీ సర్వే సమర్థంగా నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలానికి ప్రభుత్వం ఒక డిప్యూటీ తహసీల్దార్‌ను కేటాయిస్తోంది. దీనిలో భాగంగా గంపలగూడెం మండలానికి రాజకుమార్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

విభిన్న ప్రతిభావంతులను అక్కున చేర్చుకోవాలి

ముసునూరు: విభిన్నప్రతిభావంతులైన బాలలను ఆదరించి, అక్కున చేర్చుకోవాలని హెచ్‌ఎం హన్నామణి అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ముసునూరు విభాగం ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగ బాలల తల్లిదండ్రులకు స్థానిక మెయిన్ ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఫిజియోథెరపిస్ట్ ప్రశాంతి ఐదుగురు దివ్యాంగ బాలలతో ఫిజియో అభ్యాసనాలు చేయించారు. కార్యక్రమంలో ఐఈఆర్ టీచర్లు ఎంవీ లక్ష్మీ నారాయణరావు, జె.నాగమల్లీశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముష్టికుంట్లలో అంతర్రాష్ట్ర క్రీడా పోటీలు

తిరువూరు: మండలంలోని ముష్టికుంట్లలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో అంతర్రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంజనేయ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గద్దె వెంకటేశ్వరరావు, అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఏపీ పరిధిలో జరిగే పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 9505588575, 7981254517 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బూడిద అక్రమ రవాణా వాహనాల స్వాధీనం

ఇబ్రహీంపట్నం: ఎన్టీటీపీఎస్ బూడిదను అర్ధరాత్రి సమయంలో అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను ఎన్టీటీపీఎస్ ఎస్పీఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు సోమవారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నారు. ట్రక్ టెర్మినల్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుపుతున్న పొక్లయిన్, ఒక టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ తవ్వకాల కారణంగా గతంలో సీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల గోడలు కూలిపోయే ప్రమాదం ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

మిర్చిలో సస్యరక్షణ చర్యలు అవసరం

వలసపల్లి (ముసునూరు): మిర్చి పంటను ఆశించే తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖాధికారి ఆర్.హేమ సూచించారు. ముసునూరు మండలం వలసపల్లి, యల్లాపురం గ్రామాల్లో మిర్చి పంటలను సిబ్బందితో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. మండలంలో 500 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారని వీటిలో నల్ల తామర ఉధృతి అధికంగా కనిపిస్తోందని హేమ తెలిపారు. పంట నష్టం వాటిల్లితే రైతు భరోసా కేంద్రాల్లో వివరాలు తెలియజేయాలని సూచించారు. సర్పంచ్ సీహెచ్ దామోదరరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

వెలగలేరు(జికొండూరు): టెన్త్ క్లాస్‌లో నూరు శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి గౌరీశంకర్ అన్నారు. వెలగలేరు జెడ్పీ పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

ఆగిరిపల్లి: సంక్రాంతి పండగ నేపథ్యంలో కోడి పందేలు, పేకాటను అరికట్టడానికి గ్రామ సచివాలయ మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్.చంటిబాబు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పలు గ్రామాలకు చెందిన 26 మందిపై ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

చాట్రాయి: మండలంలోని చీపురుగూడెం గ్రామానికి చెందిన అబ్బదాసరి రాయప్ప తాటాకిల్లు సోమవారం రాత్రి విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో దగ్ధమైంది. బాధిత కుటుంబానికి వైఎస్సార్ సీపీ నాయకులు ఓబిళ్లనేని వెంకటేశ్వరావు, చీకటి శ్రీనివాసరావులు 25 కేజీల బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, కూరగాయలు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నిస్సార్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలపై దాడి

అనుముల్లంక(గంపలగూడెం): గంపలగూడెం మండలం అనుముల్లంకలో కోడి పందేలు నిర్వహిస్తుండగా ఎస్సై సతీష్ సిబ్బందితో దాడి చేశారు. గ్రామంలోని పొలాల మధ్య కోడి పందేలు జరుగుతున్నాయి. పోలీసులు దాడి చేయగా 8 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వివరించారు. అక్కడ 15 మోటార్ బైకులు, కారు, రెండు కోడి పుంజులతో పాటు రూ. 8,500 స్వాధీనపర్చుకున్నట్లు ఎస్సై తెలిపారు. జూదాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యేలు రక్షణనిధి, వసంత కృష్ణప్రసాద్

ఎ.కొండూరు: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తోందని ఎమ్మెల్యేలు రక్షణనిధి, వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాల్లో భాగంగా తిరువూరు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు 23 రకాల ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మండలంలో ఈ నెల 260 కొత్త పింఛన్లు మంజూరయ్యాయన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా తెలుసుకున్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయాల పరిధిలో ముగ్గురు కన్వీనర్లను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, పీఏసీఎస్ అధ్యక్షులు పాలం ఆంజనేయులు, తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి, వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, కాలసాని చెన్నారావు, బి.వెంకయ్య, వైస్ ఎంపీపీలు శివారెడ్డి, సిద్ధం పద్మ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌తో ఆర్థిక భరోసా

ఇబ్రహీంపట్నం: వైఎస్సార్ పింఛన్ కానుకతో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో కొత్తగా మంజూరైన 336 మందికి మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కొత్తగా 1,625 మందికి పింఛన్లు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గంలో 20వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని ఇబ్రహీంపట్నంలో గత ప్రభుత్వం 500మందికి పట్టాలు ఇస్తే మన ప్రభుత్వం 3,600 మందికి ఇచ్చిందని చెప్పారు. ప్రతిపక్షం పింఛన్లు తొలగిస్తున్నారని చేస్తున్న ఆరోపణలు ఖండించారు. అనర్హులుగా ఉన్న 35మందిని తొలగిస్తే కొత్తగా 336 మందికి ఇచ్చారన్నారు. ఇక్కడ 26,717 మందికి రేషన్ కార్డులు ఉంటే కొత్తగా 181మందికి మంజూరు చేశారన్నారు. సంక్షేమ పథకాలకు రూ.179కోట్లు, అభివృద్ధి పనులకు సుమారు రూ.50 కోట్లు, ఇంటింటికీ తాగునీటి కుళాయి పథకానికి మరో రూ.55 కోట్లు మంజూరు చేశారన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, గ్రీనరీ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పోలగంగు రాణి, వైస్ ఎంపీపీ బండి నాగమణి, మండల కన్వీనర్ బొంతా సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



ఎ.కొండూరులో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

విజయవాడరూరల్: పైడూరుపాడు గ్రామంలో జరిగిన కొత్త పింఛన్ల పంపిణీలో సర్పంచి వేమూరి సీతారామయ్య, నాయకులు డొక్కా వెంకటరత్నం, గ్రామ కన్వీనర్ కొమ్ముకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో చంద్రబాబు చెలగాటం

తిరువూరు: అధికార దాహంతో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి విమర్శించారు. మంగళవారం తిరువూరు మండల పరిషత్, నగర పంచాయతీ కార్యాలయాల్లో కొత్తగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రక్షణనిధి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు మోకాలడ్డటానికి చంద్రబాబు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, వైస్ ఎంపీపీలు రాధాకృష్ణ, వెంకట నరసమ్మ, నగరపంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

సంక్షేమ పథకాల అమలులో జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శం

భవానీపురం(విజయవాడపశ్చిమ)/ విజయవాడ రూరల్ : సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని విజయవాడ రూరల్ ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి అన్నారు. అవ్వాతాతలకిచ్చే పింఛన్ మొత్తాన్ని రూ.2,750 పెంచిన సందర్భంగా చేపట్టిన పింఛన్ల పెంపు వారోత్సవాల్లో భాగంగా జక్కంపూడి వైఎస్సార్ కాలనీ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. కొత్తగా రూరల్ మండలం గొల్లపూడిలో 113, షాబాద్ జక్కంపూడిలో 40, రాయనపాడులో 10, పైడూరుపాడులో 14, కొత్తూరు తాడేపల్లి 25 పింఛన్లు మంజూరయ్యాయి. వాటిని ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ కాకర్లమూడి సువర్ణరాజు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ అల్తాఫ్, రూరల్ మండలం అధ్యక్షుడు బయ్యారపు రవికిషోర్, ఎంపీటీసీలు బయ్యారపు కల్పన, ఎస్‌కే సైదాబీ వలి, కనకదుర్గ, అజ్మీర్ బసవమ్మ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు రాధిక, చంద్రయ్య, హిమప్రసాద్, ఖాదర్,సతీష్, సమీన, ప్రభుదాస్, వనజ, ముల్లా లాజర్, పఠాన్ నాగుల్, దుర్గారావు, జాన్, ఆజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల్‌మీరా, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు గద్దల లాజర్, ఎస్‌కే బాషా తదితరులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రసన్నకుమారి, సువర్ణరాజు, రవికిషోర్, ఎంపీటీసీలు

నేడు పింఛన్ల పంపిణీ

నూజివీడు: నూజివీడు మండలం, పట్టణంలో అర్హులకు మంజూరు చేసిన పింఛన్లను పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 9.30గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు చేతుల మీదుగా అందజేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం పేర్కొంది. 11 గంటలకు ఆగిరిపల్లిలోని పొన్నం కల్యాణ మండపంలో మండలంలోని కొత్త పింఛనర్లకు పెన్షన్లు పంపిణీ చేశారు.

ఆగిరిపల్లి: స్థానిక నూజివీడు రోడ్డులో ఉన్న పొన్నం విజయ కల్యాణ మండపంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సుహాసిని తెలిపారు.

గంపలగూడెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి తెలిపారు. మండలానికి 375 పింఛన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే రక్షణనిధి పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

విస్సన్నపేట: స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పెన్షన్ పంపిణీ చేస్తారని ఎంపీడీఓ తెలిపారు.

ఎయిమ్స్‌కు వెళ్లి పింఛన్ అందజేత

కొట్టుబడిపాలెం(జి కొండూరు): కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన వలంటీర్ స్వాతి విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసింది. గ్రామానికి చెందిన పెన్షనర్ రమావత్ చిన్నబాల అనారోగ్యంతో మంగళగిరి ఎయిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని తన సొంత ఖర్చులతో అక్కడకు వెళ్లి పింఛన్ అందజేశారు. వలంటీర్ స్వాతిని చిన్నబాల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.



ఎయిమ్స్‌లో పింఛన్ ఇస్తున్న కట్టుబడిపాలెం వలంటీర్ స్వాతి

కిడ్నీ వ్యాధి పీడితులకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే రక్షణనిధి

ఎ.కొండూరు: కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో డయాలసిస్ చేయించుకుంటున్న వారికి ప్రతి నెలా రూ. 10వేలు పింఛన్ అందిస్తున్నామని, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రూ. 36కోట్లతో కృష్ణాజలాలు సరఫరా చేయించి ప్రతి గ్రామానికి తాగునీరు త్వరలో అందించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్సీ వెంకట రమణ, డీఈ సత్యనారాయణ, ఏఈ లక్ష్మి, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు భూక్య గనియా, వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు కాలసాని చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



ఎ.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

క్యాలెండర్ ఆవిష్కరణ



విజయవాడలో క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి జోగి రమేష్, యూనియన్ నాయకులు

ఇబ్రహీంపట్నం: డెమోక్రటిక్ పీఆర్టీయూ న్యూ ఇయర్ క్యాలెండర్‌ను రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ విజయవాడ అతిథి గృహంలో మంగళవారం ఆవిష్కరించారు. మంత్రి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఉపాధ్యాయులకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీను, రాష్ట్ర నాయకులు జోజయ్య, వెంకటరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఇర్ఫాన్ పాషా, కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కొత్త చిలుకూరు(ఇబ్రహీంపట్నం): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచి గొంది సురేష్, ఏపీఎం శోభన్‌బాబు ఆకాంక్షించారు. కొత్త చిలుకూరు ఎంపీయూపీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ఈ–ట్యాబ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి బైజూస్ కంటెంట్‌తో కూడిన సుమారు రూ.30 వేల విలువైన ట్యాబ్‌లు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఆర్పీ దొంతమాల నాగేశ్వరరావు, హెచ్‌ఎం రమేష్‌బాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: మండలంలోని ముచ్చనపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లను రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దిరెడ్డి జమలారెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, సర్పంచ్ దేవళ్ల జమలయ్య, శ్రీరామపురం సర్పంచ్ అట్లూరి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షు నాదెళ్ల కేశిబాబు, ఎంపీటీసీ సభ్యులు గద్దల మారయ్య, ఉప సర్పంచ్ గంధం సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఏపీఎం శోభన్‌బాబు, సర్పంచి సురేష్, తదితరులు

ఘనంగా శ్రీనివాస కల్యాణం



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు

నూజివీడు: మైలవరం రోడ్డులో ఫైర్ స్టేషన్ సమీపంలోని కోదండ రామాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని చేశారు. వేదపండితులు శ్రీనివాసాచార్యుల నేతృత్వంలో ఐదుగురు రుత్వికులు నిర్వహించారు. ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు పట్టు వస్త్రాలు సమర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ త్రివేణీదుర్గ కల్యాణాన్ని తిలకించారు. ఆగిరిపల్లి వేదపాఠశాల పురోహితులు చతుర్వేద పారాయణం చేశారు.



స్వామివారి కల్యాణం

మహిళా వికాసానికి సావిత్రీబాయ్ పూలే కృషి

తిరువూరు: మహిళా వికాసానికి సావిత్రీబాయ్ పూలే కృషి చేశారని వక్తలు తెలిపారు. తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరువూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాల, ఎర్రమాడు ఎంపీయూపీ స్కూలు, మునుకుళ్ల జెడీ ఉన్నత పాఠశాలల్లో పూలే జయంతి జరిపారు.

గంపలగూడెం: సత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం శేషంరాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పెనుగొలను ఎలిమెంటరీ పాఠశాలలోసాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ శేషిరెడ్డి పాఠశాల మహిళా ఉపాధ్యాయుని సీహెచ్ రమను సన్మానించారు.

ఘనంగా పూలే జయంతి

చాట్రాయి: మండలంలోని పోలవరం కేపీ ప్రాథమిక పాఠశాలలో పూలే జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం నాగేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఐసీసీ, సహేలీ గర్ల్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులు, సిబ్బంది సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, సీసీ ఇన్‌చార్జి ప్రిసైడింగ్ ఆఫీసర్ డాక్టర్ పీ. శోభారాణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సహేలీ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగారావు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రాముడు, అధ్యాపకులు సుభాషిణి, శ్రీనివాసరావు, ఎస్కే జుబేదా, విద్యార్థులు పాల్గొన్నారు.



కొండపల్లిలో మాట్లాడుతున్న లయన్స్ గవర్నర్ డి.జోనీకుమారి, తదితరులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి క్రాంతి కాన్వెంట్‌లో ఐద్వా, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు జరిగాయి. మాజీసర్పంచి వెనిగళ్ల అమ్మాజీ అధ్యక్షతన సమావేశం జరిగింది. లయన్స్ గవర్నర్ డి.జోనీకుమారి, అధ్యక్షురాలు కృష్ణకుమారి, ఐద్వా సభ్యులు పాల్గొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహబూషా, జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు పి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డిపల్లి(విస్సన్నపేట): వేమిరెడ్డిపల్లి జెడ్పీ హైస్కూల్‌లో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ పంతంగి విజయకుమారి, ఎంపీటీసీ సత్యనారాయణచారి, సొసైటీ అధ్యక్షుడు ఆర్ సత్యనారాయణ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లిక, హెచ్‌ఎం బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు. మండలంలో కొండపర్వ ఎంపీయూపీ పాఠశాలలో హెచ్‌ఎం జయరామ్ నివాళులర్పించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యాన పూలే జయంతి చేశారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

గంపలగూడెం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై డ్వామా ఉన్నతాధికారులు మంగళవారం సామాజిక తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజావేదికలో డ్వామా పీడీ సునీత ఆధ్వర్యంలో అధికారులు సోషల్ ఆడిట్ బృందం నివేదికలను పరిశీలించారు. ఆడిట్ బృందం సభ్యులు గుర్తించి నమోదు చేసిన పలు అంశాలపై పీడీ సంబంధిత సిబ్బంది, ఎఫ్ఏలను వివరణ అడిగారు. పలు పనులకు ఫొటోల అప్‌డేషన్, రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు కూలీలకు వేతనాల చెల్లింపులో పాటించిన విధానంపై ఆమె సిబ్బంది ప్రశ్నించారు. కార్యక్రమంలో విజిలెన్స్ డీవో విజయలక్ష్మి, ఏపీడీ మున్ని, ఎస్ఆర్‌పీ నాగరాజు, ఎంపీడీఓ పిచ్చిరెడ్డి, ఏపీవో వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ బాబురావు, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

కె.తాడేపల్లి (విజయవాడరూరల్): ప్రభుత్వం అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణులు కావాలని సర్పంచి ఉయ్యూరు గోపాలరావు ఆకాంక్షించారు. మంగళవారం కొత్తూరు తాడేపల్లి జెడ్పీ స్కూల్లో పదో తరగతి విద్యార్థులు 85 మందికి ప్రభుత్వం అందజేసిన జగనన్న స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పరికల శ్రీనివాసరావు, హెచ్‌ఎం కమలాకరావు, ఎస్ఎంసీ చైర్మన్ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



రెడ్డిగూడెం: విద్యార్థులు క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. స్థానిక రెడ్డిగూడెం హైస్కూల్లో మంగళవారం విద్యార్థులకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వితరణతో అందజేసిన క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేను పాఠశాలలకు క్రీడా సామగ్రి అడిగిన వెంటనే రూ. 25వేల విలువ చేసే సామగ్రిని అందజేశారన్నారు. నాడు నేడుతో పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. రావులపాలెంలో జరుగుతున్న స్పోర్ట్స్ మీట్‌లో పాఠశాల నుంచి ఎంపికైన విద్యార్థులు పాల్గొనేందుకు ఆర్థిక సాయం అడగ్గా వెంటనే విజయభాస్కరరెడ్డి రూ. 30 వేలు అందజేసినట్లు పీడీ భాస్కరరావు తెలిపారు. అనంతరం పాలంకిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస రెడ్డి, ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, ఎంఈవో రఘురాం, హెచ్‌ఎం దామోదర్‌రెడ్డి, సీఆర్‌పీ రమేష్ పాల్గొన్నారు.

రామాలయంలో ధనుర్మాసోత్సవాలు

గంపలగూడెం: స్థానిక రామాలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామికి అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు దేవయనిజం శ్రీధరాచార్యులు, రామాచార్యులు సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి మూలవిరాట్‌లకు పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం జరిగింది. నిజరూప దర్శనంలో స్వామిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. నూతన వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణ చేశారు. మహిళలు తిరుప్పావై పఠనం చేశారు. ఆలయ కమిటీ వైస్‌చైర్మన్ కోదండరామ్, భక్తులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి సామూహిక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రంగవల్లులపై ప్రమిదలు ఉంచి దీపోత్సవం చేశారు. దీపోత్సవం విశిష్టతను అర్చకులు వివరించారు.



గంపలగూడెం రామాలయంలో దీపోత్సవం

● మర్యాదపూర్వక కలయిక



ఎమ్మెల్యే వసంతతో పీహెచ్‌సీ సిబ్బంది



రక్షణనిధికి శుభాకాంక్షలు చెబుతున్న నేతలు

విస్సన్నపేట/జి.కొండూరు: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కోసి పుష్పగుచ్ఛం ఇచ్చి రక్షణనిధికి విస్సన్నపేట నాయకులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి శివబాజీ, పుట్రేల మాజీ సర్పంచ్ వెంకటరత్నం పాల్గొన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను ఐతవరంలోని ఆయన నివాసంలో జికొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కళ్యాణి అనంత తన సిబ్బందితో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పుట్రేల (విస్సన్నపేట): నూతన సంవత్సరం సందర్భంగా పుట్రేల గ్రామంలో పుట్రేల చర్చిఆఫ్‌క్రైస్ట్ చర్చిలో అంతర్జాతీయ సువార్తికుడు ఫిలిప్ గంటా ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వృద్ధులకు దుప్పట్లు, చీరల పంపిణీ చేశారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, ఏఎంసీ మాజీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ స్వాతి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.